## పిల్లల కొరకు బైబిలు

### బహుమతులు



# దేవునిచేత పంపబడిన ఒక మనుష్యుడు

**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: Byron Unger; Lazarus
**దత్తత చేసుకున్న వారు**: E. Frischbuttter; Sarah S.

**కథ** 37 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**

**తెలుగు** Telugu

ఒక దినాన్న దేవుని మందిరములో వృద్ధయాజకుడైన జెకర్యా ధూపము వేయుచున్నాడు. మందిరము బయట ప్రజలు ప్రార్థన చేయుచుండగా జెకర్యా దేవుని దూతను చూచి భయపడ్డాడు.



1

“నీవు భయపడవద్దు” అని దేవదూత జెకర్యాతో చెప్పాడు. “దేవుడు నీవద్దకు నన్ను పంపించాడు. నీ భార్య ఒక కుమారుని కంటుంది. అతనికి యోహాను అని పేరు పెట్టు.



2


అతడు పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో
నిండుకొనినవాడై అవిధేయులైన అనేకులను దేవుని
యొద్దకు త్రిప్పును.”
3


బయట ఉన్న ప్రజలు ఆశ్చర్యపడ్డారు.
“మాతో మాట్లాడు జెకర్యా” అని
అన్నారు. దేవుని మాటను నమ్మనందున
జెకర్యా తనకు కుమారుడు పుట్టేవరకు
మాట్లాడలేడని గబ్రియేలు దూత జెకర్యాతో
చెప్పిన విషయం వారికి తెలియలేదు.
తన భార్య వృద్ధురాలైనందున పిల్లలను
కనలేదని జెకర్యా
అనుకున్నాడు.
4


దేవదూత తనకు చెప్పిన విషయాలన్నింటిని
ఒక పలక మీద వ్రాసాడు. జెకర్యా భార్యయైన
ఎలీసబెతు ఇందుకు ఆశ్చర్యపడింది. వారు
పిల్లలకోసం ఎంతోకాలంగా ప్రార్థిస్తున్నారు.
ఈవృద్ధాప్యంలో వారికి పిల్లలు పుడతారా?
5


త్వరలోనే దేవుడు తనకు
బిడ్డను ఇవ్వబోతున్నాడని
తెలిసికొని ఎలీసబెతు
దేవుని స్తుతించింది. ఒక
దినాన్న తన బంధువైన
మరియ ఎలీసబెతును
దర్శించింది. మరియ
కూడా గర్భంతో ఉంది.
6


మరియ ఎలీసబెతుకు
వందనము చేయగా
ఎలీసబెతు  గర్భములో
ఉన్న శిశువు ఆనందముతో
గంతులు వేశాడు. అప్పుడు
ఆమె పరిశుద్ధాత్మచేత
నింపబడినది. వారిద్దరూ
సంతోషంతో దేవుని
స్తుతించారు.
7


దేవుడు వాగ్దానం చేసిన ప్రకారం
వృద్ధాప్యంలో ఎలీసబెతు ఒక కుమారుడు
జన్మించాడు. “పిల్లవాడికి తండ్రియైన జెకర్యా
పేరు పెట్టమని కొంతమంది యాజకులు
అన్నారు.” జెకర్యా దేవుని ఆజ్ఞను జ్ఞాపకము
చేసుకొని “పిల్లవానికి యోహాను” అను పేరు
పెట్టమని పలక మీద వ్రాశాడు. జెకర్యాకు
వెంటనే మాటవచ్చింది.
అప్పుడతడు దేవుని
స్తుతించాడు.
8


యోహాను పెరిగి పెద్దవాడై
గొప్పదైవజనుడైన ఏలీయాలాగా
అయ్యాడు. తన ప్రజలను
ఆశీర్వదించుటకు మెస్సీయా
త్వరగా వస్తున్నాడని యోహాను
ప్రజలకు ప్రకటించాడు.
9


“మారుమనస్సు పొందండి,
పాపములను విడిచిపెట్టండి” అని
ప్రకటించిన యోహానును ఆనాటి
యూదా మతనాయకులు
ద్వేషించారు. తమ పాపములను
ఒప్పుకోవడం వారికిష్టంలేదు.
10


కొందరు యోహానును బాప్తీస్మమిచ్చు యోహాను
అని పిలిచారు. ఎందుకంటే పాపముల విషయమై
పశ్చాత్తాపపడిన వారికి ఆయన నీటిలో
బాప్తీస్మమిస్తున్నాడు. ఒక
దినాన్న యేసు
బాప్తీస్మము
పొందుటకై
యోహాను
వద్దకు
వచ్చాడు.
11


యోహాను యేసుతో “నేను నీచేత బాప్తీస్మము
పొందవలసినవాడిని” నీవు నాచేత బాప్తీస్మము
పొందుతావా అని యేసును నివారింపచూశాడు.
అందుకు యేసు యోహానుతో
ఈలాగు కానిమ్మని
అన్నాడు. అప్పుడు
యోహాను యేసుకు
బాప్తీస్మమిచ్చాడు.
12


యేసు బాప్తీస్మము
పొందిన వెంటనే
పరిశుద్ధాత్మ
శరీరాకారముతో
పావురమువలె
యేసుమీదికి
దిగివచ్చాడు.
ఇది దేవుని సూచన.
యోహాను యేసును
“లోకపాపములను
మోసికొనిపోవు దేవుని
గొఱ్ఱెపిల్ల” అని అన్నాడు.
13


యోహాను అనేకమందిని దేవుని యొద్దకు నడిపించాడు. కాని దుష్టుడైన
హేరోదు రాజు యోహానును చెరసాలలో బంధించాడు. “నీ తమ్ముడి
భార్యయైన హేరోదియను నీవు
ఉంచుకొనుట పాపం” అని
హేరోదును యోహాను
గద్దించాడు. యోహాను
నీతిమంతుడైన దైవజనుడని
హేరోదుకు తెలుసు, కాని
పాపము చేయుట మానలేదు.
యోహాను హేరోదుకు
భయపడక అతని పాపమును
ఖండించుచూ ప్రకటించెను.
14

తన పుట్టినరోజున అతిథులకు హేరోదు గొప్పవిందు చేయించాడు. హేరోదియ కుమార్తె నాట్యంచేసి హేరోదును సంతోషపరచింది. “నీకేం కావాలో అడుగు” “రాజ్యములో సగము మట్టుకైనా సరే” నేను నీకిస్తాను అని హేరోదు ఆమెతో అన్నాడు.



15

“నేనేమి అడగాలి?” అని ఆమె అనుకుంది. యోహానుని ద్వేషించిన ఆమె తల్లి (హేరోదియ) యోహాను తలను తెగగొట్టించి ఇవ్వమని అడగమంది.



16

“బాప్తీస్మమిచ్చు యోహాను తలను పళ్ళెంలో పెట్టి నాకిప్పించండి” అని ఆ అమ్మాయి హేరోదును కోరింది. దానికి హేరోదు ఎంతో బాధపడ్డాడు, అయినను తన అహోన్ని జయించలేక “యోహాను తలను తెగగొట్టి తీసుకురండి” అని ఆజ్ఞాపించాడు. సైనికులు అతను చెప్పినట్లే చేశారు.



17

దేవునికొరకు ధైర్యముగా నిలబడిన నమ్మకమైన సేవకుడు యోహాను శవాన్ని అతని శిష్యులు తీసుకువెళ్ళి పాతిపెట్టారు. యేసు తమను ఈ దుఃఖములో ఆదరిస్తాడని బహుశా వారికి తెలుసు.



18

దేవునిచేత పంపబడిన ఒక మనుష్యుడు

ఈ కథను మనము బైబిలులో

మార్కు 6, లూకా 1, 3

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యేహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!